# నగర పాలక సంస్థ, గుంటూరు

## పత్రికా ప్రకటన

తేది: 24-6-2025

ఈ నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గుంటూరు నగరంలో పర్యటన చేసే మార్గాల్లో జిఎంసి, పోలీస్ విభాగాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ నుండి జేకేసి కాలేజి రోడ్ వైపుగా గుజ్జనగుండ్ల సెంటర్, రింగ్ రోడ్, విద్యా నగర్ మెయిన్ రోడ్ వరకు ఏఎస్పీ రమణ మూర్తి, గుంటూరు ఆర్డీఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరు నగరంలో చేపట్టే ర్యాలీ, సభా కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే నేపధ్యంలో సభ జరిగే ప్రాంతాలు, ముఖ్యమంత్రివర్యులు వచ్చే మార్గాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు.